ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05.07.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో రేపు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగే సమావేశానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సాయంత్రం హైదరాబాద్ కు చేరుకుంటారు
2. సింగరేణి గనుల వేలం పాటకు నిరసనగా వామపక్షాలు ఈరోజు పలుచోట్ల ధర్నాలు నిర్వహించాయి.
3. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ లో చేరారు.
4. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ లకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది.

--------

ముఖ్యమంత్రుల సమావేశం:

తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య ముఖ్యమంత్రుల స్థాయిలో జరుగనున్న రేపటి సమావేశానికి హైదరాబాద్ లో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. తెలంగా రాష్ట్ర ఆవిర్భావం తర్వాత, పునర్ వ్యవస్థీకరణ అంశాలపై మొదటిసారిగా జరుగుతున్న ఈ సమావేశానికి హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్ ను వేదికగా నిర్ణయించటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రాల పునర్వ్య వస్థీకరణ అనంతరం పెండింగులో ఉన్న పలు అంశాలపై చర్చించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి N చంద్రబాబు నాయుడు చేసిన ప్రతిపాదనకు తెలంగాణా ముఖ్యమంత్రి A రేవంత రెడ్డి సానుకూలంగా స్పందించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 లోని షెడ్యూలు -9 షెడ్యూలు - 10 ల్లోని పలు అంశాలపై ఈ

సందర్భంగా చర్చ జగనుంది. దీంతో అధికారులు సమాచారాన్ని అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు గాను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఈ సాయంత్రం హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ సమావేశం పై ఇప్పటికే పలు రాజకీయ పక్షాలు సానుకూలంగా స్పందించాయి. అయితే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని, ఆంధ్రప్రదేశ్లో వవిలీన మండలాలను మళ్ళీ తెలంగాణాలో కలిపేందుకు చొరవ చూపాలనీ ప్రతిపక్ష BRS కోరింది.

-------MSL

సింగరేణి –కరీంనగర్

సింగరేణి బొగ్గు గనుల వేలం పాటలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా CPI జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, సింగరేణి గనులను వేలం వేయబోమని గతంలో ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వంధ ఏళ్ల పైగా చరిత్ర కలిగిన సింగరేణి బతకాలంటే గనుల వేలం రద్దు సింగరేణికి నేరుగా అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పీటీసీ...కరీంనగర్

బొగ్గుగనులు- అసిఫాబాద్

రాష్ట్రంలో కొత్త బొగ్గు గనులను వేలం వేయకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈరోజు అసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థలకు ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ అన్నారు. కేంద్రం వైఖరి వల్ల సింగరేణికి మనుగడ ఉండదని, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పీటీసీ..అసిఫాబాద్

విద్యుత్ విధానం:

రాష్ట్రంలో లో విద్యుత్, మంచినీటి సరఫరాకు ఎలాంటి  కొరత లేదని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫార్మా పరిశ్రమలకు హామీ ఇచ్చారు. 73 వ భారత ఫార్మాసూటికల్ సదస్సును హైదరాబాద్ లో ఈ ఉదయం లాంఛనంగా ప్రారంభిస్తూ, ప్రభుత్వం పరిశ్రమలకు పూర్తిగా సానుకూల ప్రభుత్వమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఔటర్ రింగు రోడ్డు చుట్టూ ఫార్మా  క్లస్టర్లు త్వరలో రాబోతున్నాయన్నారు. అతి త్వరలో కొత్త ఇంధన విధానం, గ్రీన్ ఎనర్జీ  విధానాలను ప్రకటించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సర్ప్లస్ విద్యుత్ ఇందనం అందుబాటులో ఉంటుందనీ, ఫార్మా పరిశ్రమ ఎంత విద్యుత్ నైనా వాడుకునేందుకు సౌకర్యం ఉంటుందని చెప్పారు.  దేశ ఫార్మా ఎగుమతుల్లో 35 శాతం రాష్ట్రం నుంచే జరుగుతుంది అని చెబుతూ, త్వరలో రాష్ట్రం నూంచి ఫార్మా ఎగుమతులు లక్ష కోట్ల రూపాయిల వార్షిక ఎగుమతులను చేరుతుందని చెప్పారు. వార్షిక ఫార్మా పురస్కారాలను కూడా ఈ సందర్భంగా ప్రదానం చేశారు.

-----MSL

**RECRUITMENT**

రాష్ట్రంలో కొత్తగా నియమితులైన ఉద్యాన శాఖ అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు నియమాక పత్రాలు అందజేశారు. వారికి గత నెల 13వ తేదీ నుంచి నిన్నటి వరకు ఉద్యాన వ్యవసాయ సంబంధిత అంశాలపై శిక్షణ ఇచ్చారు. కొత్తగా నియమితులైన అధికారులు ఈ రంగాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

**(PN)**

**PONNAM-VANAMAHOSTAV**

సిద్ధిపేట జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ వేళ హుస్నాబాద్ లో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పిలుపునిచ్చారు. తల్లి పేరు మీద ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని, ప్రజలు తమకు ఇష్టమైనవారి పేరిట మొక్కలు నాటాలని

ఆయన అన్నారు. మాస్క్, ఆక్సిజన్ వంటి వాటి అవసర రాకుండా ఉండేందుకు చెట్ల పెంపకం తప్పనిసరని ఆయన అన్నారు.

**(PTC SDPT)**

## NALGONDA –MOKKALU

నల్గొండ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి ఈరోజు ప్రారంభించారు. జిల్లాలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలు, కార్యాలయాల ఆవరణలో, రహదారుల పక్కన సుమారు 66 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ జిల్లా రాష్ట్రంలో అతి తక్కువ విస్తీర్ణం కలిగి ఉండటం వల్ల ప్రతి మొక్కను బతికించుకునేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. **(PTC, NLG)**

విద్యార్థులు:

విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుతో హైదరాబాద్ లోని రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యలయం ఎదుట నిరసన ప్రదర్శనకు వెళుతున్న పలువురు విద్యార్థి నాయకులు, ఆందోళన కారులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసి, సమీప పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ ప్రదర్శన కోసం బయలు దేరిన పలు విద్యార్థి సంఘాల నాయకులను, విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్నారు. BRS విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ సహా పలువురు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. నాగర్ కర్నూల్, కరీంనగర్, రంగారెడ్డి, సిద్ధిపేట, ఆసిఫాబాద్, మంచిర్యాల,హన్మకొండ, సిరిసిల్ల సహా పలు జిల్లాల్లో అరెస్టులు జరిగినట్లు విద్యార్థి నాయకులు ఆరోపించారు. కాగా, గ్రూప్ 1 పోస్టులకు మెయిన్స్ పరీక్ష రాయటం కోసం 1:100 నిష్పత్తిలో అభ్యర్థులకు అవకాశం కల్పించాలనీ, గ్రూప్ 2,3 పోస్టులను పెంచి పరీక్షలకు సమయాన్ని పొడగించాలని కోరుతున్న విద్యార్థులను అరెస్టు చేస్తున్నారని BRS పార్టీ ఆరోపించింది.

-------MSL

ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు:

తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో ఆరుగురు BRS సభ్యులు నిన్న రాత్రి అధికార కాంగ్రెసు పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీ నుంచి తిరిగి వచ్చిన అనంతరం వీరు

ఆరుగురు గత అర్ధరాత్రి ముఖ్యమంత్రి నివాసంలో అధికార పార్టీ లో చేరారు. MLCలు - దండె విఠల్, భానుప్రసాద్ రావు, MS.ప్రభాకర్, బొగ్గారపు దయానంద్, ఎగ్గే మల్లేశం, బస్వరాజు సారయ్య కాంగ్రెసు కండువా కప్పుకుని అధికార పార్టీలో చేరారు. AICC ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో, 40 మంది సభ్యులున్న శాసన మండలిలో అధికార కాంగ్రెసు మద్దతు 12 కు పెరిగిందని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. మండలి లో MIM, BJP లకు ఒక్కొక్క సభ్యులుండగా, ఇద్దరు స్వతంత్రులూ ఉన్నారు. మిగిలినవారు BRS సభ్యులు. కాగా, కీలక బిల్లులు ఆమోదం పొందేందుకు మండలిలో అధికార కాంగ్రెసుకు కనీసం 20 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతుంది.

------MSL

**AAKASHAVANI**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 75వ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంగా ఈరోజు నుంచి తెలుగు పద్మాలు అనే శీర్షికతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేస్తోంది. మొదటి భాగం ఈ ఉదయం 10 గంటలకు ప్రసారం అయింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి, ప్రతిష్టాత్మక పద్మ పురస్కారాలు అందుకున్న ప్రముఖుల పరిచయాలతో ప్రసారమవుతున్న ఈ ధారావాహికను రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు రిలే చేస్తున్నాయి.

**(DESK)**

**KALESHWARAM**

కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ పనుల్లో అవకవతవకలు జరిగాయన్న ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ రేపు పునఃప్రారంభమవుతుంది. ఈ కమిషన్ ఇప్పటివరకు 3 సార్లు విచారణ చేపట్టింది.

**(DESK)**

**ZP CHAIMAN**

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ల పదవీ కాలం నిన్నటితో ముగిసింది. నిన్నటితో ముగియడంతో జిల్లా కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది. వీరు

బాధ్యతలు చేపట్టనప్పటి నుంచి 6 నెలల పాటు ప్రత్యేక అధికారులుగా కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది. మరో 4 జిల్లాలు ఖమ్మం, భద్రాద్రి, మహబూబాబాద్, ములుగు జిల్లాల పరిషత్ చైర్మన్ల పదవీ కాలం వచ్చే నెల ఆరో తేదిన ముగుస్తుంది.

**(DESK)**

**TEACHERS TRANSFOR**

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ 20వ తేదీ వరకు కొనసాగుతుంది. వచ్చే ఏడాది జూన్ 30 నాటికి పదవీ విమరణ చేసే వారికి, దంపతులకు, 70 శాతం వైకల్యం ఉన్నవారికి ఈ బదిలీలో ప్రాధ్యానం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఇదిలా ఉండగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కోసం ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోచ్చని కేంద్ర విద్యాశాఖ తెలిపింది. ఆ శాఖ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను పంపాల్సి ఉంటుంది.

**(DESK)**